ఇక అప్రమత్తతే శ్రీరామరక్ష!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే దేశంలో రోగుల సంఖ్య 75 లక్షలనుంచి కోటి మధ్యకు చేరుండేదని అంచనాలేసింది. ఇలాచూస్తే లాక్‌డౌన్ సత్ఫలితాలు ఇచ్చినట్లే. అయితే ఇది ఆశించిన స్థాయిలో విజయం కాలేదంటూ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. భారత్‌లో కోవిడ్ సామాజిక సంక్రమణ వ్యాప్తి దశకు చేరు కుంది. ఈ దశలో దీన్ని నియంత్రించడం ఆషామాషీ కాదు. పైగా అత్యధిక జనాభాతో పాటు జనసాంద్రత కలిగిన భారత్ వంటి దేశాల్లో ఇది మరీ కష్టమంటూ వీరు స్పష్టం చేస్తున్నా రు. ప్రభుత్వం మాత్రం దేశంలో కోవిడ్ సామాజిక సంక్ర మణ వ్యాప్తి దశకు చేరుకోలేదంటూ తేల్చిచెబుతోంది.

ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ఏర్పాటు చేసిన నేషనల్ టాస్క్‌ఫోర్స్ పరిశోధన బృందంలోని సభ్యులు, ప్రజారోగ్య నిపుణులు కూడా కరోనా అదపునకు కేంద్రం తీసుకున్న చర్యల్ని సమర్ధించడం లేదు. అదుపు విధానాల విషయంలో సంబంధిత వైద్య నిపుణుల్ని కేంద్రం సరైన విధంగా వినియోగించుకోలేదని వారు పేర్కొంటున్నారు.

ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటీవ్ అండ్ సోషల్ మెడిసిన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఎపిడెమియాలజిస్ట్స్ ఓ సంయుక్తనివేదికను ప్రధాని మోడికిసమర్పించాయి. దీనిపై బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ డీసీఎస్ రెడ్డి, ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శశికాంత్‌లు సంతకాలు చేశారు. వీరిద్దరూ ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ఏర్పాటు చేసిన నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లోని ఎపిడెమియాలజీ మరియు నిఘా పరిశోధనా సమూహంలో సభ్యులుగా ఉన్నారు.

కోవిడ్-19ను ఎదర్కోవడంలో విధాన రూపకర్తలు సాధారణ పరిపాలన అధికార్లపైనే ఎక్కువగా ఆధార పడ్డారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సూచనలక నుగు ణంగానే ముందుకెళ్ళారు. ఎపిడెమియాలజీ, ప్రజారోగ్యం, రోగనివారణ ఔషధ, సామాజిక శాస్త్రరంగాల్లోని నిపుణుల సేవల్ని పరిమితం చేశారు. తగిన రీతిలో వీటిని వినియో గించుకోలేదన్నది వీరి వాదనగా ఉంది. దేశం అత్యంత కఠినమైన, సుదీర్ఘమైన లాక్‌డౌన్‌ను సమర్ధవంతంగా అమలు చేసింది. వ్యాధి వ్యాప్తి అతితక్కువగా ఉన్న సమ యంలోనే లాక్‌డౌన్ విధించారు. అప్పటికే దేశంలోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వలస కార్మికుల్ని ఎక్కడికక్కడ స్తంభింపజేశారు. వైరస్ విస్తరించిన అనంతరం వలస కార్మికుల్ని సొంత ప్రాంతాలకు వెళ్ళేందుకు అనుమతిస్తు న్నారు. దీంతో దేశంలోని దాదాపు ప్రతి మారుమూల ప్రాంతానికి వ్యాధి సంక్రమణానికి ప్రభుత్వమే శ్రీకారం చుట్టి నట్లయింది. ఇప్పుడు కేవలం ఆరోగ్య సంక్షోభమే కాకుండా మానవతాసంక్షోభం కూడా దేశంలో నెలకొంది. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక వ్యవస్థల పతనం ద్వారా దేశం భారీ మూ ల్యాన్ని చెల్లించాల్సి వస్తోంది. జాతీయ స్థాయిలో తరచూ వేగంగా మార్చిన వ్యూహాలు, విధానాల్లో సంబం ధిత ఆరోగ్య నిపుణుల అంచనాలు, సూచనలను ఏమాత్రం పరిగ ణనలోకి తీసుకోకపోవడం ఈ పరిస్థితికి దారితీసినట్లు ఈ బృందాలు ఆరోపిస్తున్నాయి. వ్యాధి వ్యాప్తి సాధారణ స్థాయి లో ఉన్న సమయంలోనే వలస కార్మికుల్ని సొంత ప్రాంతా లకు వెళ్ళేందుకు అనుమతించుంటే సామాజిక సంక్రమణ స్థాయికి ఈ వ్యాధి చేరుకునుండేది కాదని వీరు అభిప్రాయప డుతున్నారు. అలాగే సంక్షోభ పరిష్కారానికి కేంద్రం, రాష్ట్రం, జిల్లాల స్థాయిలో అంతర్గత ప్రజారోగ్య, వ్యాధి నివా రణ, ఆరోగ్య, సామాజిక శాస్త్రవేత్తలతో కూడిన బృందాల్ని ఏర్పాటు చేసున్నా పరిస్థితి ఈ స్థాయికి వచ్చి ఉండేదికాదని స్పష్టం చేస్తున్నారు.

జూన్ 1నుంచి దేశవ్యాప్తంగా అన్‌లాక్ 1 ప్రక్రియ మొద లౌతోంది. జూన్ 8నుంచి భారీ వ్యాపార సముదాయాలు, మతపరమైన సంస్థలను తెరిచేందుకు కూడా కేంద్రం అనుమతిచ్చింది. కంటైన్‌మెంట్ జోన్లల్లో మినహా మిగిలిన ప్రాంతాలన్నింటిలో సాధారణ పరిస్థితుల్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తోంది. ఇది కోవిడ్-19 విస్తరణకు మరింతగా దోహదపడే ప్రమాదాన్నిఈ విభాగాల నిపుణులు అంచనాలె స్తున్నారు. ఈ రోగానికి స్పష్టమైన చికిత్సా విధానం అందు బాటులోకొచ్చే వరకు మరింత అప్రమత్తత అవసరమని హెచ్చరిస్తున్నారు.



కరోనా సామూహిక వ్యాప్తి ఎక్కువే..

● లాక్‌డౌన్‌తో కరోనా వెళ్లదు ● సడలింపులిస్తే మరింత దయనీయం ● ఐసీఎంఆర్ హెచ్చరిక ● కొంపముంచిన లాక్‌డౌన్ 4.0 ● ఈ కాలంలో 50శాతం పెరిగిన కేసులు

న్యూఢిల్లీ : కరోనా వైరస్ సామూహిక వ్యాప్తి దేశంలో ఎక్కువగా ఉందని ఉందని భారత్ వైద్య పరిశోధన మండలి (ఐసీఎం ఆర్)పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఇండి యన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెన్షన్ అండ్ సోషల్ మిడిసిన్ అండ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఎపిడిమోలాజిస్ట్లు కలిసి సంయు క్తంగా ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ లాక్‌డౌన్‌తో కరోనా వైరస్‌ను పూర్తిగా నాశనం చేస్తామనే నమ్మకం లేదని, కమ్యూనిటి ట్రాన్స్‌మిషన్ దేశంలో భారీగా జరుగుతోందని అభిప్రాయపడ్డారు. లాక్ డౌన్ 5.0లో భారీగా సడలింపులు ఇచ్చారని, ఇవి మాత్రం కరోనా వ్యాప్తిని అడ్డుకోలేవని స్పష్టం చేశారు. భారీ జన సమూహం ఉన్న చోట కరోనా కేసులు మరిన్ని పెరిగే అవకా శాలు ఉన్నాయన్నారు. ఎలాంటి కమ్యూనిటీ ట్రాన్స్‌ఫర్ జరగలేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రకటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. రోజుకు 6వేలకు పైగా కేసులు నమోదు అవుతున్నా యని, మృతులు 5వేల మార్క్‌ను దాటేసిం దని తెలిపారు. నెల రోజుల లాక్‌డౌన్‌ను దశల వారీగా ఎత్తేస్తామని కేంద్రం ప్రకటించడంపై పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2020 మార్చి 25 నుంచి మే 30, 2020 వర కు నిర్వహించిన లాక్‌డౌన్ ఎంతో కఠినంగా ఉండిందని తెలిపారు. అయినా కరోనా కేసు లు పెరుగుతూనే ఉన్నాయన్నారు.

తగ్గని కరోనా కేసులు

వైరస్ కట్టడికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా.. పాజిటివ్ కేసులు తగ్గడం లేవు. గత్యంతరం లేక ఆంక్షలను సడలిస్తోంది. మార్చి 25న ప్రారంభమైన తొలి విడత లాక్ డౌన్ మే 31 నాటికి నాలుగో విడతను సైతం పూర్తి చేసుకుని నేటి నుంచి ఐదో విడతలోకి అడుగుపెట్టింది. తొలి విడత లాక్‌డౌన్‌లో 10,877 కేసులు నమోదు కాగా.. నాల్గో విడ తలో ఏకంగా 85,974 కేసులు నమో దయ్యా యి. మే 31 నాటికి దేశ వ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య 1.82 లక్షలు ఉన్నాయి. అంటే.. దాదాపు 50 శాతం కేసులు నాలుగో విడత లాక్‌డౌన్‌లోనే నమోదు కావడం గమ నార్హం. మే 18 నుంచి మే 31 వరకు లాక్‌డౌన్ 4.0 కొనసాగింది. ఈ సమయంలో వైరస్ మ రింత వ్యాప్తి చెందిందని స్పష్టం అవు తోంది. వలస కార్మికుల తరలింపు, విదేశాల నుంచి భారతీయులను స్వస్థలాలకు చేర్చడం, శ్రా మిక్ రైళ్ల ఏర్పాటుతో నాలుగో విడత లాక్ డౌ న్ వైరస్ వ్యాప్తికి కారణమైనట్టు తెలుస్తోంది.

ఆక్సిజన్ లేక ఏడుగురు మృతి

ఆక్సిజన్ లేక గంటన్నర వ్యవధిలో ఆర్థికరాజధాని ముంబైలో ఏడుగురు కరోనా బాధితులు చనిపోయారు. ఈ విషాద ఘటన ముంబైలోని జోగేశ్వరీ ఆస్పత్రి వేదికైంది. దీంతో రెండు వారాల్లో ఇదే ఆస్పత్రిలో ఆక్సి జన్ కొరత కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 12కు చేరింది. ఆస్పత్రిలో వస తులకు మించిన కోవిడ్ రోగులు ఉన్నారని ఓ నర్సు తెలిపింది. సీనియర్ వైద్యుల కొరత కూడా తీవ్రంగా వేధిస్తోందన్నారు. ఆది వారం తెల్లవారుజామున ఆక్సిజన్ లేకపోవ డంతో 7గురు చనిపోయారన్నారు. ఆ సమ యంలో వైద్యులు కూడా ఎవరూ అందు బాటులో లేరని తెలిపింది. తమ వద్ద మెర్కు గైన సదుపాయాలు లేవనే విషయం బాధి తులకు ముందే చెప్పాని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి.

పాక్ మంత్రికి కరోనా

పాకిస్తాన్ నార్కోటిక్ కంట్రోల్ శాఖ మంత్రి శ్రేయర్ అఫ్రిదీకి కరోనా పాజిటివ్ వచ్చింది. ఇప్పటికే పాక్‌లోని పలువురు రాజ కీయ నేతలకు కరోనా సోకింది. అందులో నేషనల్ అసెంబ్లీ స్పీకర్ అస్దా ఖైసర్ కూడా ఉన్నారు. తనకు పాజిటివ్ వచ్చిందని అఫ్రిదీ స్వయంగా ఆదివారం ప్రకటించారు. ఈ విష యాన్ని ట్విట్టర్ వేదికగా తెలిపారు. దీంతో తాను క్వారంటైన్‌కు వెళ్లిపోయినట్టు తెలి పారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదే శాల మేరకు చికిత్స తీసుకుంటున్నట్టు వివ రించారు. ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృ త్వంలో ఆ దేవుడు కరోనా బాధితులను త్వర గా కోలుకునేలా దయ చూపిస్తాడని అఫ్రిదీ చెప్పుకొచ్చాడు.

విజయవాడలోని బీసెంట్ రోడ్డులో ఆదివారం బట్టలు, చెప్పుల దుకాణాల ముందు భారీగా గుమిగూడిన వినియోగదారులు

'సర్'తో కరోనా అంచనా!

● ప్రభుత్వానికి ఎంతో ఉపయోగకరం
● ఆర్ఐటీ పరిశోధకుల వెల్లడి
● వైరస్ వ్యాప్తి.. అరికట్టడంపై కీలకం

న్యూయార్క్: కరోనా మహమ్మారి వ్యాప్తిని మరింత సమర్ధ వంతంగా అంచనా వేసేందుకు ఎపిడెమియాలజిస్టులకు ఉపయో గకరంగా ఉండే కొత్త పద్ధతిని న్యూయార్క్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. ఫిజికా డి : నాన్‌లీనియర్ ఫెనోమోనా అనే జర్నల్‌లో ప్రచురి తమైన అధ్యయనం ప్రకారం.. 'సర్' అంటువ్యాధి నమూనాకు ఒక పరిష్కారాన్ని వివరిస్తుంది. (సర్ (ఎస్ఐఆర్)లో 'ఎస్' అంటే.. ఒక రోజులో వ్యాధి సోకే అవకాశం ఉన్న వారి సంఖ్య.. 'ఐ' అంటే.. ఒక రోజులో వ్యాధి సోకిన వారి సంఖ్య.. 'ఆర్' అంటే.. ఒక రోజులో కోలుకున్న వారి సంఖ్య.. అని అర్థం) ఈ విషయాలు తెలుసు కునేందుకు 'సర్' ఎంతో ఉపయోగపడుతుంది. దీన్ని అమెరికాలోని రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్ఐటీ) పరిశోధకులు కనుగొన్నారు. సర్‌ను ఉపయోగించి కరోనా ఎలా వ్యాప్తి చెందు తుం ది అన్న అంశాన్ని ఎపిడెమియాలజిస్టులు త్వరితగతిన అంచనా వేయవచ్చని చెప్పారు. చాలా భిన్నంగా వైరస్ వ్యాప్తిని గుర్తించడం జరుగుతుందని పరిశోధకులు తెలిపారు. వైరస్ గణాంకాలు ప్రభు త్వానికి ఎంతో సహాయపడుతాయని, ఆంక్షలు ఎలా.. ఏవిధంగా.. ఎప్పటి వరకు విధించాలో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహ రిస్తుందని తెలిపారు. తాము సర్ మోడల్ గురించి ఓ ప్రముఖ కథనాన్ని చూశామని, తమ పద్ధతి ప్రక్రియను వేగవంతం చేయ గలదని ఆర్ఐటీ అసోసియేట్ ప్రొఫెసర్, అధ్యయన పితామహుడు నాథనైల్ బార్లో తెలిపారు. క రోనా వైరస్‌తో నిపుణులు మరింత సమర్ధవంతంగా పోరాడేలా కొత్త ఆవిష్కరణలు చేపట్టడమే తమ లక్ష్యం అని తెలిపారు. జాన్స్ హోప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రకారం.. ఆదివారం ఉదయానికి 60.59 లక్షల కేసులు నమోదయ్యాయని, 3.69 లక్షల మంది చనిపోయారని తెలిపారు. అమెరికాలో 17.70 లక్షల పాజిటివ్ కేసులు నమోద య్యాయని, 1.03లక్షల మంది చని పోయారని, రెండింటి పరంగా ప్రపంచంలోనే ఇది అత్యధికం అన్నారు.

కరోనాతో జాగ్రత్త!

● సమర్ధవంతంగా పోరాడాలి ● ఆరు అడుగులు మరిచిపోవద్దు ● మాస్క్ ధరించడమే ఉత్తమం ● ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ భేష్ ● మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : కరోనా సంక్షోభంతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థక్రమంగా పుంజుకుంటోందని ప్రధాని మోడీ తెలిపారు. కరోనాపై చేస్తున్న పోరాటం మరింత సమ ర్ధవంతంగా కొనసాగాలని మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కరోనాతో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. కరోనా సమయంలో ఎంతో మంది కొత్త కొత్త ఆవిష్కరణలకు నాంది పలికారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా కరోనాపై పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ ఆరు అడుగుల సామాజిక దూరం పాటిం చాలని, విధిగా మాస్క్ ధరించాలని, ఇంట్లోనే ఉం టూ కరోనాను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇతర దేశాలతో పోలిస్తే.. భారత్ కరోనాను ఎంతో ధీటు గా ఎదుర్కొందని, ఇక్కడ జనాభా ఎంతో ఎక్కువ అని, అయినా వైరస్ వ్యాప్తి ఇతర దేశాల కంటే ఎంతో తక్కువగా ఉందన్నారు. మరణాల సంఖ్య కూడా అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా తక్కువ అని వివరించారు. మహమ్మారి కారణంగా ప్రతీ ఒక్క రిలో సేవా గుణం వెలుగులోకొచ్చిందని, తోచినంత సాయం చేస్తూ వలస కార్మికులను, పేదలను ఆదు కున్నారని తెలిపారు. కరోనాపై ఉద్యమం అంతా ప్ర జలతోనే ముందుకు వెళ్లిందని, ప్రతీ పౌరుడు వైరస్‌పై యుద్ధం చేశాడన్నారు.

రాజు జాబిగర్... భేష్

పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన ఓ దివ్యాంగుడి గురించి మన్ కీ బాత్‌లో ప్రధాని ప్ర స్తావించారు. దేశం మొత్తం కరోనాతో పోరా డుతుంటే.. దివ్యాంగుడైన రాజు బాజిగర్ ఇంట్లో కూర్చోలేదని చెప్పుకొచ్చారు. అతను నివాసం ఉన్న ప్రాంతంలో ఉచితంగా మాస్కులు పంపిణీ చేసి.. కరోనా వైరస్‌పై అందరికీ అవగాహన పర్చారని తెలిపారు. రాజు చేసిన పని చూసి ఎంతో సంతోషం వేసిందన్నారు. ఈ విషయంలో తాను రాజుకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. ఢాకీ రోడ్‌కు చెందిన 40 ఏళ్ల రాజును 1984 నుంచి పఠాన్‌కోట్‌లోని ఎస్ఎండీఆర్ఎస్‌డీ కాలేజీ సమీపం నుంచి యాచించడం ప్రారంభించాడు. నీ బతుకు బతకాలంటూ.. రాజు తల్లి దం డ్రులు అతన్ని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. రోజంతా ఓ వీల్ చైర్‌పై తిరుగుతూ యాచిస్తుంటాడని గుర్తు చేశారు.

అందరినీ ఆదుకుంటాం

మిడతల దండు ద్వారా ప్రభావితమైన వారందరికీ కేంద్రం అండగా నిలుస్తుందని మోడీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 11 నుంచి 377 ప్రాంతాల్లో 53,997 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని మే 28 కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా పంట నష్టం జరిగితే.. అందరినీ కేంద్రం ఆదుకుంటుందని మోడీ భరోసా ఇచ్చారు. రాజస్థాన్‌లో 11, మధ్యప్రదేశ్‌లో 24 జిల్లాల్లో, మహారాష్ట్రలో మూడు, గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్‌లో రెండేసి జిల్లాల్లో, పంజాబ్‌లో ఒక జిల్లాలో మిడతల ప్రభావం అధికంగా ఉందన్నారు. మిడతల దాడి నుంచి పంటను కాపాడేందుకు అధికారులను ఆదేశించామని, నష్టం అంచనా లెక్క వేస్తారని మోడీ తెలిపారు.

కమ్మేస్తున్న కరోనా

● గ్రేటర్‌లో విశ్వరూపం.. రెండువారాల్లో 500కేసులు ● పహాడీషరీఫ్‌లోనే 21మందికి పాజిటివ్ ● ముషీరాబాద్‌లో ఒకరి మృతి ● 9మంది పోలీసులకు వైరస్.. వర్షాలతో మరింత ముప్పు ● అధికార యంత్రాంగం అప్రమత్తం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైదరాబాద్‌లో క రోనా పంజా విసురుతోంది. అధికారులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా కరోనా పాజిటివ్ కేసులు ఎంతకూ తగ్గడం లేదు. రోజు రోజుకూ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. జీహెచ్ ఎంసీ పరిధిలో రెండు వారాల్లోనే 500 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. ఇటీవల నమోదవుతున్న కేసుల్లో మెజారిటీ కేసులు జంట నగరాల్లోనివే కావడం నగర ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ప్రజలు కోవిడ్-19 నియమాలు పాటించకపోవడం వల్లే కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో చాపకింద నీరులా కరోనా విస్తరిస్తుండడంతో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తమయ్యారు. కరోనా ఉధృతికి తోడు వర్షాలు కురుస్తుండడంతో జీహెచ్ఎంసీ యంత్రాంగం ఉరుకులు, పరుగులు పెడుతోంది.

పహాడీషరీఫ్‌లో....

హైదరాబాద్‌లో ఆదివారం కూడా భారీగా కేసులు నమోదయ్యాయి. పహడీషరీఫ్ ప్రాంతం లో ఆదివారం ఒక్కరోజే 21మందికి కరోనా సోకి నట్లు అధికారులు నిర్ధారించారు. గతంలో ఇదే ప్రాంతంలో ఓ మటన్ వ్యాపారి ఇంట్లో 21 కరోనా పాజిటివ్ కేసులు వచ్చిన సంగతి తెలిసిం దే. వీరినుంచే ఆ ప్రాంతంలో కరోనా కేసులు విస్తరిస్తున్నాయి. శనివారం 32 మందికి పరీక్షలు నిర్వహించగా 21 మందికి కరోనా పాజిటివ్ నిర్ధా రణ అయింది. దీంతో పహడీషరీఫ్ ప్రాంతంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 56కు చేరాయి.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంన గర్‌లో కరోనా వైరస్ సోకిన వస్త్ర దుకాణ యజ మాని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృ తి చెందాడు. అలాగే కరోనాతో ఒక వ్యక్తి మృతి చెందడంతో ఆ ప్రాంతాన్నంతా శుద్ధిచేసే పనిలో జీహెచ్ఎంసీ పడింది. మృతుడి భార్య, కుమార్తెలు, కుమారులు సైతం కరోనా బారిన పడినట్లు అధికారులు నిర్ధారించారు.

లంగర్‌హౌజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కరోనా పరంపర కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాంతం లో రెండు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇందులో మంగళ్‌హాట్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ కూడా ఉన్నారు.

హైదర్‌గూడలో ఓ కూరగాయల వ్యాపారికి క రోనా రావడంతో కుటుంబంలోని వారందరికీ కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అతని వద్ద ఎంతమంది వినియోగదారులు కూరగా యలు కొన్నారో వారిని గుర్తించే పనిలో జీహెచ్ ఎంసీ అధికారులు నిమగ్నమయ్యారు. మల్లాపూర్ డివిజన్‌లో ఒకరికి, గచ్చిబౌలి డివిజన్ ఇందిరా నగర్‌లో ఇద్దరికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు చెప్పారు. జమిస్థాన్‌పూర్ చేపల మార్కెట్ వద్ద నివసించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగికి కరోనా పాజిటివ్ వచ్చింది. ఆయన కుటుంబం లోని పదిమందిని హోం క్వారంటైన్‌లో ఉంచారు. మేదరబస్తీలో ఇటీవల వైరస్‌బారిన పడిన వృద్ధు రాలి కుటుంబంలో 16ఏళ్ల యువతికి పాజిటివ్ వచ్చింది. అదే బస్తీలో హోటల్‌లో పనిచేసే కార్మికు డికి పాజిటివ్ నిర్ధారణ అయింది.

నల్లకుంట ఫీవర్ ఆసుపత్రికి కరోనా లక్షణా లతో వచ్చిన నలుగురికి పరీక్షలు నిర్వహించారు. శనివారం 16మందికి నిర్వహించిన పరీక్షల్లో తొమ్మిది మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగతా ఇద్దరి నివేదికలు అందాల్సి ఉంది. అంబర్‌పేట పరిధిలో రెండు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కాచిగూడలో 50ఏళ్ల మహిళకు పాజిటివ్ నిర్ధారణ అయింది. రంగారెడ్డి జిల్లా మోయి నాబాద్ పరిధిలోని అజీజ్‌నగర్‌లో మరో నాలుగు కరోనా పాజిటివ్ కేసులు నమో దయ్యాయి. ఇటీవల కరోనా సోకిన ఓ వ్యక్తి కుటుంబంలోని వారందరికీ కరోనా సోకినట్లు వైద్య అధికారులు చెప్పారు. వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారు. కంటై న్మెంట్ జోన్లతోపాటు ఇతర ప్రాంతాల్లో రెండో విడత స్ప్రేను ఆదివారం ప్రారంభించారు. ప్రజలు నియమాలు పాటించకపోవడం వల్లే కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అధికారులు వాపోతున్నారు.

తొమ్మిది మంది కానిస్టేబుళ్లకు పాజిటివ్

కరోనా మహమ్మారికి విలవిలలాడుతున్న పోలీసుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ఆదివారం తొమ్మిది మంది కానిస్టేబుళ్లకు కరోనా సోకినట్లు అధికా రులు నిర్ధా రించారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌కు కరోనా సోకింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 40మంది పోలీసులు కరోనా బారిన పడ్డారు. లాక్‌డౌన్ సడలింపుల తర్వాత ఒకేరోజు తొమ్మిది మందికి కరోనా సోకడం ఇదే ప్రథమం.

అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులకు నో

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. లాక్‌డౌన్ 5.0పై కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలపై సీఎస్ సోమేష్‌కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి సహా ఉన్నతా ధికారులతో సీఎం కేసీఆర్ ఆదివారం సమీక్షించారు. అనంతరం కంటైన్మెంట్ జోన్లలో జూన్ 30వరకు లాక్‌డౌన్‌ను పొడిగిస్తున్నట్లు, మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ 5.0 లాక్‌డౌన్ నిబంధనలకు అనుగుణంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్టు 2005 నిబంధనలతో కూడిన జీవో 72ను జారీ చేసింది. కంటైన్మెంట్ జోన్లలో లాక్‌డౌన్‌ను జూన్ 30వరకు పొడిగిస్తున్నట్లు స్పష్టం చేసింది. కంటైన్మెంట్ జోన్ల వెలుపల నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు జూన్ 7వరకు యథాతథంగా కొనసాగుతాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. రాత్రి పూట కర్ఫ్యుకూడా కేంద్రం నిర్ణయించిన విధంగా రాత్రి 9 గంటలనుంచి ఉదయం 5గంటలవరకు కొనసాగుతుందని సవరణ ఉత్తర్వుల్లో తెలిపింది. ఆస్పత్రులు, మందుల దుకాణాలు మినహా మిగతా దుకాణాలు తమ వ్యాపార వేళలను రాత్రి 8వరకే కొనసాగించాలని స్పష్టం చేసింది. అంతర్రాష్ట్రరాకపోకలపై నిషేధం ఎత్తివేయడంతో వేర్వేరు రాష్ట్రాలు, జిల్లాల నడుమ వ్యక్తులు, సరుకుల రాకపోకలపై ఆంక్షలు తొలగిపోయాయి. ఇప్పటివరకు తీసుకుంటున్న ప్రత్యేక అనుమతులు, పర్మిట్లు, పాస్‌లు ఏవీ అవసరం లేదు. కంటైన్మెంట్ జోన్లలో అత్యవసర కార్యకలాపాలనే అనుమతించనున్నారు. అత్యవసర కార్యకలాపాలు మినహా అక్కడి ప్రజలెవరూ బైటికి రాకపోకలు సాగించేందుకు అనుమ తించరు. అయితే కాంటాక్ట్ ట్రేసింగ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతీ ఇంటిపై నిఘా, వైద్య సేవలు కొనసాగిస్తారు. కంటైన్మెంట్ మినహా ఇతర ప్రాంతాల ప్రజలు బైటికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలి. ఆరు అడుగుల భౌతిక దూ రం, దుకాణాల్లోకి ఒకేసారి ఐదుగురికి పైగా ఎంట్రీ ఇవ్వకుండా చూడాలి. సభలు, సమావేశాలపై నిషేధం, శుభకార్యాల్లో 50 మంది, అంత్యక్రియల్లో 20మందికి మించ కుండా నిబంధనలు వర్తిస్తాయి. ఉమ్మివేయడం, పాన్, గుట్కాపై నిషేధం కొన సాగుతుంది.

కేసులు పెరుగుతాయ్ ... జాగ్రత్త!

● సడలింపుల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం ● పటిష్టంగా కట్టడి చర్యలు.. అధికార యంత్రాంగానికి ఆదేశం ● కరోనా పరీక్షలపై ప్రైవేటు ల్యాబ్‌లకు అనుమతి?

హైదరాబాద్,ఆంధ్రప్రభ: లాక్‌డౌన్ ఆంక్షల సడలింపుతో కరోనా వ్యాప్తి పెరగనుందని రాష్ట్ర ప్రభుత్వం అంచానాకు వచ్చింది. ఎలాంటి లక్షణాలు లేకుండానే కరోనాబారిన పడుతుండటంతో ప్రజలు స్వీయనియంత్రణ పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా చర్యలు చేపట్టేందుకు కసరత్తు మొదలుపెట్టింది. ఈ మేరకు ప్ర జలను అప్రమత్తం చేసే పనిలో పడింది. అలాగే త్వరలో ప్రైవేటు లాబ్‌లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇంతకాలం ఐసీఎంఆర్ అనుమతి ఇచ్చినా రాష్ట్ర ప్ర భుత్వం అనుమతి ఇవ్వకుండా జాగ్రత్తపడింది. కాని ప్రముఖుల నుంచి వస్తున్న వత్తిడులు, పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుండటంతో ప్రైవేటు లాబ్‌లకు అనుమ తులివ్వటంపై ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమా చారం. మూడు ముఖ్యమైన సూత్రాలు మాస్క్ ధారణ, భౌతిక దూరం, వ్యక్తిగత శుభ్రత ప్రజ బాధ్యత , చికిత్స అందించటం ప్రభుత్వ బాధ్యత అనేకోణంలో ప్రభుత్వ విధానం ఉండ నుంది. రాష్ట్రంలో సడలింపులు లేనప్పుడు ఓ వ్యక్తికి కరోనా సోకితే ప్రైమరీ, సెకండరీ కాంటాక్టులను వెతికిపట్టుకొని వారి లోనూ లక్షణాలను గుర్తించి పరీక్షలు నిర్వహించేవారమని, కాని ఆంక్షల సడ